టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మంజాల దాసు
తెలంగాణ ఆదివారం, 15 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 323 పేజీలు 08 వెల : 6/-

# హాలీవుడ్‌ను తీసుకురండి

## ఐటి, ఫార్మా పరిశ్రమలకు ఇచ్చినట్లే ప్రోత్సాహకాలు ఇస్తాం

## హాలీవుడ్‌ను, బాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకురండి..

- సినీ పరిశ్రమను కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సహిస్తుంది
- పైకి కఠినంగా కనిపిస్తున్నా సినీ పరిశ్రమను అభివృద్ధి చేయడమే మా అభిమతం
- గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి
- హీరో అల్లు అర్జున్‌కు స్వయంగా షేక్‌హ్యాండ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన సిఎం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
హాలీవుడ్ అంటే అమెరికా, బాలీవుడ్ అంటే ముంబై అనే పరిస్థితిని ఇక నుంచి మర్చిపోయి.. అ సలు సినిమా అంటేనే హైదరాబాద్ అనే స్థాయికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. దీనికి ద ర్శకుడు రాజమౌళి బాధ్యత తీసుకోవాలని కోరారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అని సిఎం వ్యాఖ్యానించారు. ప్రపంచం గర్వించే స్థాయికి తె లుగు సినిమా ఎదిగిందని ప్రశంసించారు. అలాంటి తెలుగు సినిమాకు హైదరాబాద్ వేదిక కావడం గర్వంగా ఉందని అన్నారు. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటే శ్, పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి నటులు వారి వారి స్థాయిలో తెలుగు సినిమా స్థాయిని పెంచారని చెప్పా రు. సినిమా పరిశ్రమను కాంగ్రెస్ ప్రభు త్వం ఎప్పుడూ గౌరవిస్తుందని, ఏం కావాలన్నా ఇస్తామని అన్నారు. తెలంగాణ గద్ద ర్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హై టెక్స్‌లో ఘనంగా జరిగింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ము ఖ్య అతిథులుగా హాజరై అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎఫ్‌డిసి చై ర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డిసి ఎండి హ రీష్ జ్యోతి, సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణిరత్నం, సుహాసిని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భం గా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, గద్దర్ అవార్డు అందుకున్న సినీ ప్రముఖులు అం దరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు చె ప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమ ను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని, ఆ అనవాయి తీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని అన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల

మిగతా 6లో..

## ప్రత్యేక అవార్డులు..

ఎన్టీఆర్ జాతీయ ఫిల్మ్ అవార్డు : బాలకృష్ణ
పైడి జయరాజ్ ఫిల్మ్ అవార్డు : మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు : సుకుమార్
నాగిరెడ్డి చక్రపాణి ఫిల్మ్ అవార్డు : అట్లూరి పూర్ణచంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు : విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు : యండమూరి వీరేంద్రనాథ్

### గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ -2024 విజేతల వివరాలు

ఉత్తమ చిత్రం - కల్కి.. ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్.. ఉత్తమ నటుడు -అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు..
ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు -సిద్ధ్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవర)
స్పెషల్ జ్యూరీ అవార్డు -దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)
బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)
2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్
నేషనల్ ఇంటెగ్రిటీ - సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ కుర్రాళ్లు



# వచ్చే ఎన్నికల్లో బిసి సిఎం ఖాయం

### ఇప్పటివరకు పార్టీలకు ఓటు బ్యాంకుగానే ఉన్న బిసిలు

### కులగణనతో మా వాటా మాకు కావాలని నినాదం

### కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగణంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం

### ఓబిసి పోరుబాట పుస్తకావిష్కరణలో పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పిసిసి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బిసిలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని అయన పిలుపునిచ్చారు. శనివారం నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి (ప్రిన్సిపల్ సెక్రెటరీ) పరికిపండ్ల నరహరి, అడ్వకేట్ పృద్వీరాజ్‌సింగ్ పరమాల్ రచించిన "ఓబిసిల పోరుబాట" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసిల్లో ఐక్యత లోపించిందని, రాష్ట్రంలో కులగణన తర్వాత మెజారిటీగా ఉన్న బిసిలు ఒకతాటిపైకి వచ్చి పార్టీలకు అతీతంగా ఐక్యంగా పనిచేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పకడ్బందీగా నిర్వహించిన కులగణనతో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. ఇప్పటి వరకు రాజకీయపార్టీలు చాలా వరకు బిసిలను ఓటు బ్యాంకుగానే చూశారు, కులగణన తర్వాత మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బిసిలు ఎదిగారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో రాష్ట్రంలో జరిగిన కులాల సర్వేపై దేశ వ్యాప్తంగా ఉన్న 450 పైగా కాంగ్రెస్ ప్రతినిధులకు తాను పవర్ పాయింట్ ప్రజంటేషన్(పిపిపి) ఇచ్చి సమగ్రంగా వెల్లడించినట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ అనుగుణంగా బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట బద్ధత కల్పిస్తుందని, పార్టీ నేత రాహుల్ గాంధీ ఆశయం

మిగతా 6లో..

# బనకచర్లపై ఎందుకింత మౌనం..?

### మీకు ఇరిటేషన్ తప్ప..ఇరిగేషన్ మీద శ్రద్ధ లేదు :

### రేవంత్, ఉత్తమ్‌లపై మాజీ మంత్రి హరీశ్ ఫైర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
గతంలో కృష్ణా జలాలను దోపిడీ చేసినట్టుగానే ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు రూపంలో గోదావరి జలాలను దోపిడీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఎందుకు మౌనం గా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మీదా, బీఆర్ఎస్ నేతల మీదా అక్రమ కేసులు పెట్టటంలో సీఎం, మంత్రులు బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వారికి ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప.. ఇరిగేషన్ మీద శ్రద్ధ లేదంటూ దుయ్యబ ట్టారు. తమ పదవుల కోసం తెలంగాణ ప్రయోజనా లను వారు తాకట్టు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బనకచర్లపై మేం మౌనంగా లేం, చట్టపరంగా ముందుకెళుతున్నాం%ౌ%' అంటూ మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో హరీశ్‌రావు ఆయనకు కౌంటర్ ఇచ్చారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో 'బనకచర్ల'పై హరీశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ అంశంపై కేవలం లేఖలు రాయటం, వాటిని మీడియాకు విడుదల చేయటం కాదు%ౌ% బనకచర్లను అడ్డుకోవటంపై నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించాలంటూ డిమాండ్ చేయాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్లు పిలుస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు

మిగతా 6లో..

# ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ దక్షిణాఫ్రికా

### డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై ఘన విజయం

### ఛేదనలో ఎడెన్ మార్‌క్రామ్, బవుమా అద్భుతం




లార్డ్స్ : దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. ప్రపంచ క్రికెట్‌లో అగ్రజట్టుగా కొనసాగినా ఐసీసీ టైటిల్ లోటు సఫారీ క్రికెటర్లలో, అభిమానుల్లో సుస్పష్టం. ఐసీసీ టైటిల్ వేటలో 'కలలు చెదిరే కన్నీటి పరాజయాలే' దశాబ్దాలుగా దక్షిణాఫ్రికాను వెంటాడాయి. ఐసీసీ టైటిల్ వేటలో నిరుడు ఆఖరు అడుగులో (2024 టీ20 ప్రపంచకప్) తడబాటుకు గురైన దక్షిణాఫ్రికా.. తాజాగా 2025 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో కన్నీటి రికార్డులను తిరగరాసింది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాపై 5 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఐసీసీ 2025 ప్రపంచ టెస్టు చాంపియన్‌గా అవతరించింది. 282 పరుగుల ఛేదనలో ఓపెనర్ ఎడెన్ మార్‌క్రామ్ (136, 207 బంతుల్లో 14 ఫోర్లు) సెంచరీతో సమర శంఖం పూరించగా.. కెప్టెన్ తెంబ బవుమా (66, 134 బంతుల్లో 5 ఫోర్లు) గాయం వేధిస్తున్నా ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని అర్థ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా పేసర్లు క్రమశిక్షణతో బంతులేసి ఒత్తిడి సృష్టించినా.. మార్‌క్రామ్, బవుమా జోడీ సఫారీలను ఒడ్డుకు చేర్చింది. 83.4 ఓవర్లలో 3.37 రన్‌రేట్‌తో 282 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా.. నాల్గో రోజు ఆట ఉదయం సెషన్లోనే లాంఛనం ముగించింది. ఛేదనలో శతకంతో చెలరేగిన ఎడెన్ మార్‌క్రామ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా గదతో పాటు రూ.31 కోట్ల ప్రైజ్‌మనీ సొంతం చేసుకుంది.

మార్‌క్రామ్ ముందుండి : ఓవర్‌నైట్ స్కోరు 213/2తో నాల్గో రోజు ఉదయం బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా విజయానికి మరో 69 పరుగుల దూరంలోనే నిలిచింది. లోకల్ అభిమానులు సఫారీలకు మద్దతుగా నిలిచి ప్రతి పరుగుకు చీర్స్ కొట్టారు. ఉదయం సెషన్లో బవుమా పరుగుల వేట షురూ చేయగా.. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ సూపర్ బంతితో బవుమా నుంచి ఎడ్జ్ సాధించాడు. దీంతో 147 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 17.4 ఓవర్లలో 70/2తో కష్టాల్లో కూరుకున్న దక్షిణాఫ్రికాను మార్‌క్రామ్ జతగా బవుమా నిలబెట్టాడు. 250 బంతుల్లో 147 పరుగులు జోడించి సఫారీలను గెలుపు వాకిట నిలబెట్టాడు. ఆఖరు వరకు విజయం కోసం పోరాడే

మిగతా 6లో..

TIMES OF VARTHA (15-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/15/2025 6:44 AM Page 2



## సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫఖాన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి చే జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎంసిఆర్ చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https:// tgob-mms.cgg.gov.in లో జూన్ 18 లోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్ 155326 లో సంప్రదించాలన్నారు. అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అవినీతి రహిత పాలనను అందిస్తాను

**మైనింగ్ మంత్రిగా ఇసుక అక్రమ రవాణాను అరికడతాను**

**ఇసుక రాయల్ టాక్స్ తో అభివృద్ధికి అధిక నిధులు**

**రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:- మంత్రిగా రాష్ట్రానికి, ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో అవినీతి రహిత పాలనను అందిస్తానని, ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి పనులు నిర్వహిస్తానని రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన ఆయనకు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుండి బయలుదేరిన వివేక్ వెంకట్ స్వామిని దారిలో గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్ పెద్దకల్వల, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికి, ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఇందారం గోదావరి నది వంతెన వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని మహిళలు పలు ప్రాంతాలలో ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలుకగా, పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ పర్యటన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, గజమాలలు డీజే లు, బ్యాండ్ బాజా లు, డాన్సులతో ఆత్మీయ స్వాగతం పలుకగా, బాణాసంచా కాల్చి, పూల వర్షంతో మంత్రి వివేక్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తనపై ఎనలేని అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలో ఇసుక దందాను పూర్తిగా అడ్డుకున్నానని, నైతికతతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల అవినీతి మూలంగా ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనలో పారదర్శకత తీసుకువస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో విద్య, ఆరోగ్యం, రహదారులు, ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 50 లక్ష రూపాయల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సైతం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జైపూర్, భీమారం, చెన్నూరు, రామకృష్ణాపూర్, మందమర్రి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన పైప్ లైన్తో గోదావరి నీటి సరఫరా ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని జిఎల్ఎస్ఆర్ ఫిల్టర్ బెడ్ నుండి కేకే 3 ఫిల్టర్ బెడ్ కి గోదావరి నది నీటిని సరఫరా చేసేందుకు నూతనంగా నిర్మించిన పైప్ లైన్ పనులు పూర్తి చేసుకోగా, శనివారం కొత్త పైప్ లైన్ మీదుగా కేకే-3 ఫిల్టర్ బెడ్ కు గోదావరి నీటి సరఫరా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ డివైఎస్ఈ జయప్రకాష్ హాజర్తై, పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన పైప్ లైన్ తో గోదావరి నీటి సరఫరా ప్రారంభం కావడంతో కేకే 3 ఫిల్టర్ బెడ్ లో నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్వైజర్ జెట్టి రాకేష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ పంప్ ఆపరేటర్ బోనాల మహేందర్, సీనియర్ ఫిట్టర్ లు బాలాజీ రవీందర్, కనవేణ శ్రీనివాస్, కాంట్రాక్టర్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్-1, ఎన్-2 విధానాన్ని రద్దు చేయాలి

**గతంలో లాగా పాత పద్ధతినే యధావిధిగా కొనసాగించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కోవిడ్ సమయంలో సింగరేణి యాజమాన్యం అప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్లే డే, పిహెచ్డి లో ఎన్ -1, ఎన్ - 2 విధానాన్ని అమలు చేసిందని, ప్రస్తుతం పరిస్థితులు చక్కబడటంతో కార్మికుల ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకొని ఎన్ -1, ఎన్ - 2 విధానాన్ని రద్దుచేసి, గతంలో లాగే పాత పద్ధతినే యధావిధిగా కొనసాగించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం వారు ఏరియాలోని ఆర్కేపీ సబ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో సింగరేణి యాజమాన్యం ఎన్ -1, ఎన్ - 2 నిబంధనను అప్పటి పరిస్థితుల దృష్ట్యా అమలుపరిచిందని, ప్రస్తుతం పరిస్థితులు అన్నీ చక్కబడ్డాయని, కాబట్టి వెంటనే అంటే ప్లేడే లలో అత్యవసర సిబ్బందికి నెలకు ఒక ప్లేడేను, పిహెచ్డి లలో సంవత్సరంలో సగం పిహెచ్డి లను తీసివేసే విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి బదిలీలో అదేవిధంగా పిహెచ్డి తదితర పనిదినాలలో, ఇతర పనిదినాలలో విద్యుత్ సబ్ స్టేషన్లలో టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వడం లేదని, ఇది డిజిఎంఎస్ విధానానికి వ్యతిరేకమన్నారు. వెంటనే ప్రతి పనిదినాలలో హెల్పర్లను తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగిన, అస్వస్థకు గురైన టెక్నీషియన్ కు దిక్కెవరని, రక్షణెక్కడిదని ప్రశ్నించారు. గతంలో అంతా సజావుగానే ఉండేదని, కోవిడ్ కారణంగా 2021 నుండి మనుషులు దూరంగా ఉండాల్సిన దృష్ట్యా, అప్పుడు తీసివేయడం జరిగిందని, ప్రస్తుతం యథాతథంగా అన్ని సబ్ స్టేషన్లు, డిపార్ట్మెంట్ లలో టెక్నీషియన్లకు హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి , చొప్పరి రామస్వామి , అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

## సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా సింగం కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని విలేకరులు పాల్గొని శ్రీ మార్కండేశ్వర దేవస్థానంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రెస్ క్లబ్ కు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు,నూతన అధ్యక్షులుగా సింగం కృష్ణ,ఉపాధ్యక్షులుగా - గజం శ్రవణ్ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా- బోయ అనిల్ కుమార్,కోశాధికారిగా సోమన బోయిన కృష్ణ కుమార్ యాదవ్, కార్యదర్శులు: రాచకొండ లింగస్వామి,ఉష్కగుల గిరి గౌడ్,సభ్యులుగా చిలువేరు సైదులు దువ్వ నవీన్,చిలుకరాజు లింగస్వామి,చిలువేరు మురళి,ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సింగం కృష్ణ పత్రికా ముఖంగా మాట్లాడుతూ జర్నలిస్టులు గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పేద ప్రజల వెంట ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశలో ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులను ఆదరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ పాటు పోరాడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డిగ్రీ చివరి విడత అడ్మిషన్లు ప్రారంభం

**డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోండి**

**రిజిస్ట్రేషన్ లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ, చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా, ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందన్నారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ తో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు. మూడవ, చివరి విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, జూన్ 19 వరకు కొనసాగుతుందని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ (ఎంపీసీ), బిజెడ్సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్), బీకాం (టాక్సేషన్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సెల్ నెంబర్ 9959269975 నందు సంప్రదించాలని సూచించారు.

## అత్యధిక రక్త నిల్వల సేకరణలో మంచిర్యాలకు రెండవ స్థానం

**రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

స్వచ్ఛంద రక్తదాతలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల కృషితో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి మంచిర్యాల రక్తనిధి కేంద్రం రాష్ట్రంలోనే అత్యధిక రక్త నిల్వలు సేకరించడంలో రెండవ స్థానంలో నిలిచింది. దీనికిగాను ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ రాజభవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులకు అవార్డు అందజేసి, అభినందించారు. అదేవిధంగా రక్తదాన శిబిరంలో ఎక్కువ మంది స్వచ్ఛంద రక్తదాతలు సేకరించినందుకు ప్రభుత్వ రంగ సంస్థల కేటగిరిలో రామగుండం పోలీస్ కమిషనర్ కు, ప్రైవేట్ రంగ సంస్థ కేటగిరీలో దేవాపూర్ లోని ఓరియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రక్త నిలువలు సమకూర్చడంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారి ప్రాణాలు కాపడటంలో ఎంతగానో కృషి చేస్తున్న స్వచ్ఛంద రక్తదాతలకు, స్వచ్ఛంద సేవ సంస్థలకు, రక్తదాన శిబిర నిర్వాహకులకు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బైకు దొంగలను అదుపులోకి తీసుకున్న శంకరపల్లి నర్సింగ్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త, శంకర్ పల్లి



శంకర్ పల్లి లో గత 15 రోజులుగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలను గమనించిన శంకర్పల్లి పోలీసులు బైకు దొంగలను చాకచక్యంగా పట్టుకున్నారు. శంకరపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ కి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి గత కొంతకాలంగా మోటార్ సైకిల్ దొంగతనం చేస్తూ వాటి నెంబర్ ప్లేట్లను మారుస్తూ వాటిని అమ్ముతున్నట్టు తెలిసింది. గత కొంతకాలంగా అందుతున్న కంప్లైంట్ లను బట్టి పోలీసు వారు శంకర్పల్లి లోని డబుల్ బెడ్ రూమ్ కి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై నిఘావుంచగా నిన్న 10 గంటలకు అతని పట్టుకుని అతని వద్ద నుండి శంకర్పల్లికి చెందిన 4 మోటార్ సైకిళ్లను అత్తాపూర్ కి చెందిన 4 మెహదీపట్నం కు చెందిన 1 గుడిమల్కాపూర్ కి చెందిన 2 నార్సింగ్ కు చెందిన 2 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు అతనికి సహకరించిన నాగరాజు అనే వ్యక్తి అతనితో కుమ్మక్కై వెహికల్ రిజిస్ట్రేషన్ కి సంబంధించిన సైట్లలో లాగిన్ అయ్యి నెంబర్ ప్లాట్ చాసిస్ నెంబర్ ను ఎం వ్యాలెట్ ద్వారా బైకు ఆర్. సి. ని డౌన్లోడ్ చేసి వాటిని ఒకే రంగుల బైకుల మార్చి వాటి చోరీకి పాల్పడ్డారు. ఈ చోరీలో ముఖ్య నిందితుడిగా శ్రీనివాస్ రెండో నిందితుడిగా నాగరాజు అని తెలిపారు. ఈ యొక్క కేసును ఛేదించిన శంకర్పల్లి నార్సింగ్ పోలీసుల ను అభినందిస్తూ వారికి రివార్డులు అందజేస్తామని ఏసిపి రమణ గౌడ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏసీపీ రమణ గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్, తదితరు పోలీసులు వారు పాల్గొన్నారు.

## యువత చేగువేరా స్ఫూర్తితో ముందుకు సాగాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేటి యువత చేగువేరా స్ఫూర్తితో ముందుకు సాగాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె పిలుపునిచ్చారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం చేగువేరా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడుతూ, చేగువేరా ఒక చైతన్యమని, సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అణచివేతను యువత ప్రశ్నించడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని తెలిపారు. చేగువేరా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడే తత్వాన్ని యువత అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సైకాలజిస్ట్ డాక్టర్ అంబాల సమ్మయ్య, జిల్లా నాయకులు నివాస్ వలస,నామని వెంకటేష్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/15/2025 6:44 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మధిర నియోజకవర్గం లోని చింతకాని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం మున్నేరు నుండి ఎలాంటి అనుమతులు లేకోకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నటువంటి చిన్న మండవ గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు సీతంపేట, నాగులవంచకు మధ్యలో సీజ్ చేశారు.

## సిపిఐ గ్రామ అధ్యక్షునిగా గుండ్ల నాగరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీను ఎన్నుకోవడం జరిగింది... గ్రామ అధ్యక్షుడిగా గుండ్ల నాగరాజు, ఉపాధ్యక్షునిగా తుపాకుల లక్ష్మీ నారయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ కమిటీలో 11మందికి కార్యవర్గ సభ్యులగా చోటు కల్పించారు.

## జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

**అందరి సహకారంతోనే నిజామాబాద్ ను ముందంజలో నిలుపగలిగాం**

**వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రెటరీగా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కలెక్టర్ గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్రజొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్ధవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తిస్తూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.., బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్నఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం అధ్యక్షుడు సుమన్, పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి. మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల హాథిరామ్ మఠంలో తెలుగు పీఠాధిపతులకు అవకాశమివ్వాలి

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొండపై ఉన్న హాథిరామ్ బావాజీ మఠంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన బంజారా పీఠాధిపతులకు మాత్రమే పూజలు చేసే అవకాశం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. శనివారం బంజారాహిల్స్ లోని నివాసంలో పలువురు బంజారా పీఠాధిపతులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. తిరుమలలోని హాథిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠిధిపతులకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చేలా టీటీడీ చైర్మన్, పాలకవర్గంపై ఒత్తిడి తేవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. శ్రీ హాథిరామ్ బావాజీ మఠంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన బంజారా పీఠాధిపతులు మాత్రమే పూజలు చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ పాలక మండలి సమావేశంలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## గంగాజలంతో అభిషేకాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ విడిసి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్నిదేయాలయాలలోగల దేవత విగ్రహాలకు గంగాజలంతో అభిషేకలు చేశారు. ఒకరోజు ముందుగా గ్రామ విడిసి సభ్యులు గ్రామప్రజలతో మాట్లాడి కొందరిని గోదావరినదికి గంగా జలం తేవటానికి పంపారు. వారు గురువారం గంగ నది ఒడ్డున రాత్రికి బసచేసి, శుక్రవారం ఉదయం గ్రామానికి చేరుకున్నారు. వారు తెచ్చినటువంటి గంగాజలంతో, బాజాభజంత్రిలతో, గ్రామంలోని అన్నదేవతమూర్థులకు అభిషేకలు చేశారు. సకాలలంలో వర్షాలు కురిసి పాడిపంటలు చల్లగా యుండాలని కోరుకున్నారు, భక్తులు ఉదయం నుండి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులతో పాటు వారికమిటి, మాజి సర్పంచులు,మాజీ విడిసి అధ్యక్షులు , గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ప్రారంభించనున్న సీఎం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాష్ట్రంలోని 46 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల16న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించ నున్నారని మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దృష్ట్యా ఎడపల్లి, జానకంపేట రైతు వేదికల్లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు కోరారు. ఈమేరకు ఎడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ మాట్లాడుతూ... రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఇదే వేదికగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

**మోపాల్, నడిపల్లి రైతు వేదికలు పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్ధవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం ఆయన నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయాన్ని, సౌత్, నార్త్ తహసీల్దార్ ఆఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో అప్పీల్, రివిజన్ వ్యవస్థలు ఉన్నందున పొరపాట్లకు ఆస్కారం లేకుండా దరఖాస్తుల పరిష్కారంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని హితవు పలికారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను పొందుపరుస్తూ తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన జాన్కంపేట్ పూర్వ విద్యార్థులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



స్నేహానికి నిజమైన నిర్వచనం చాటుతూ ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన కొందరు మిత్రులు తమ మానవత్వాన్ని ప్రదర్శించారు. 1998-99 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన తమ సహవిద్యార్థి గద్ద సంజీవ్ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. సంజీవ్ మృతి తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని, తమతో ఎంతో కలివిడిగా ఉండే సంజీవ్ అకాల మరణం తమందరినీ ఎంతగానో బాధించిందని స్నేహితులు తెలిపారు. ఈ దుర్ఘటన సంజీవ్ కుటుంబానికి కూడా తీరని శోకాన్ని మిగిల్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న సంజీవ్ కుటుంబానికి సహాయం చేయాలనే సంకల్పంతో మిత్రులు నిధులు సేకరించారు. శనివారం జాన్కంపేట్ గ్రామంలోని సంజీవ్ స్వగృహంలో అతని కుటుంబ సభ్యులకు సుమారు రూ. 5,000 విలువైన నిత్యావసర సరుకులతో పాటు రూ. 20,500 నగదును సంజీవ్ భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితుల్లో ఒకరైన అస్లామ్ ఖాన్ మాట్లాడుతూ, చిన్ననాటి నుండి తామంతా ఒకే గ్రామంలో ఎంతో అన్యోన్యత, ఆప్యాయతతో కలిసి జీవనం గడిపామని, తమ స్నేహితుడు ఆకస్మికంగా దూరమవ్వడం తీరని లోటని దుఃఖాన్ని వెలిబుచ్చారు. మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, సంజీవ్ ఇద్దరు కుమార్తెలు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థికంగా సహాయం చేస్తామని మిత్రులు హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన స్నేహితులందరికీ గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా స్నేహితులందరికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మృతుని స్నేహితులు శ్రావణ్ కుమార్,శ్రీనివాస్, భాస్కర్, రాజు ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై యూరియా కొనుగోలుకు బలవంతం...

**డీసీవోకు ఫిర్యాదు,చర్యలకు హామీ...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంతో పాటు పలు ప్రాంతాల్లోని రైతులు యూరియా కావాలంటే రూ. 450 విలువైన గుళికల మందును తప్పనిసరిగా కొనుగోలు చేయాలని కొన్ని సొసైటీలు బలవంతం చేస్తున్న ఘటనపై బిజెపి నాయకులు కిరణ్, శ్రీనివాస్ సొసైటీ సెక్రటరీతో మాట్లాడారు. ఈవిషయంపై బిజెపి నాయకులు ఎంపీ అరవింద్, ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,వారు డీసీవోతో మాట్లాడారు. బలవంతంగా గుళికల మందు కొనుగోలు చేయాలని చెప్పే సొసైటీలపై చర్యలు తీసుకుంటామని డీసీవో హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎడపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్ మాట్లాడుతూ...రైతులు తమ తమ సొసైటీలలో అవసరం లేని గుళికల మందును తీసుకోవాలని చెబితే, రైతుల తరఫున ఆందోళన చేయడానికి బిజెపి పార్టీ వారికి అండగా ఉంటుందని ప్రకటించారు.

## రెండు బైకులు ఢీ.. పలువురికి గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపునగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. కోటగిరి మండలం,కొత్తపల్లి గ్రామానికి చెందిన హన్మాండ్లు తన కూతురుతో కలిసి షైన్ బైక్‌పై బోధన్ నుండి సారంగాపూర్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో, బాపునగర్ వద్ద ఓ చిరు వ్యాపారి కిష్టయ్య టీవీఎస్ ఛాంప్‌పై బాపునగర్ గ్రామ వీధుల్లోకి వెళుతుండగా,బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైకులపై ఉన్న ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

TIMES OF VARTHA (15-06-2025)M_nelgiri main pages (13-02).qxd 6/15/2025 6:44 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
15-06-2025



# పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలి..

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి..**

**పదవులు రాలేదని ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు....**

**టిపిసిసీ ఉపాధ్యక్షులు బండి రమేష్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆస్తులమ్మి రాజకీయాలు చేస్తున్నామని పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ హక్కున చేర్చుకుంటుందన్నారు. పదవులు రాలేదని ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి బ్లాక్ అద్యక్షులు డివిజన్ అధ్యక్షుల నియామకాల కోసం దరఖాస్తులను శనివారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుర్గం భాస్కరరావు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిశీలకురాలు పారిజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరుగు తాయని నాయకులు సిద్ధంగా ఉండాలని హెచ్చరిం చారు. అధిష్టానం దరఖాస్తుల పరిశీలన అనంతరం డివిజన్ బ్లాక్ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందన్నారు..

## జూన్ 19న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయాత్ర అనేక సాంకేతిక సమస్యల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ లోపాలన్నిటినీ సరిచేయడంతో తాజాగా భారత అంతరక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జూన్ 19న ఈ యాత్రకు బయలుదేరనున్నట్లు ప్రకటించింది. మొదట జూన్ 11న రాకెట్‌ను ప్రయోగించడానికి రంగం సిద్ధమైంది. కానీ రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుందని తెలిసినా పట్టించుకోకుండా అలాగే రాకెట్‌ను ప్రయోగించడానికి స్పేస్‌ఎక్స్ టీమ్ నిర్ణయించింది. కానీ ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ అత్యంత శ్రద్ధతో నిపుణులను అప్రమత్తం చేయడంతో ప్రయోగం ఆగిపోయి మరమ్మతులు చేపట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈనెల 11న ప్రయోగానికి ముందు బూస్టర్ టెస్ట్‌ను తనిఖీ చేస్తుండగా రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుందని గుర్తించారు.ఇది గుర్తించకపోతే లిక్విడ్ ఆక్సిజన్ భారీగా మండుతుండడంతో రాకెట్ ప్రయోగం భారీ వైఫల్యానికి గురై ఉండేదని నిపుణులు వెల్లడించారు.బూస్టర్ ప్రవేశంలో ముందుగానే తాము లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుండడాన్ని గమనించినా, ఫాల్కన్ 9 పునర్నిర్మాణం సమయంలో పూర్తిగా మరమ్మతు కాలేదని గుర్తించామని తెలిపారు. "మేం ఇప్పుడు లాంచ్ ప్యాడ్ పైకి వెళ్లాం. తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమై ఉన్నాం. " అని స్పేస్ ఎక్స్‌కు చెందిన బిల్డు అండ్ ఫ్లైట్ రిలియబిలిటీ వైస్ ప్రెసిడెంట్ విలియం జెర్‌స్టెన్‌మెయిర్ తెలిపారు. ఈ పనులన్నీ ఈరోజు పూర్తి చేస్తాం. మళ్లీ ఇది సంపూర్ణ ఆకృతిని పొందుతుంది. ఒక ప్రక్షాళన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. దీనివల్ల ఆక్సిజన్ లీకైనా సమస్య ఉండదు. అందువల్ల గగనయానానికి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాం. " అని జెర్‌స్టెన్‌మెయిర్ వివరించారు. రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ అవుతున్న సమస్యను విజయవంతంగా పరిష్కరించామని ఇస్రో వెల్లడించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రయోగ తేదీని ప్రకటించింది. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్ ' ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా నిజామాబాదు జిల్లా కలెక్టర్ గా విధుల్లో చేరిన టి. వినయ్ కృష్ణా రెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాద పూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్ ను స్వాగతిస్తూ అభినందించారు.

## 'రైతు నేస్తం' కార్యక్రమానికి రైతు వేదికలను ముస్తాబు చేయాలి

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వం ఈ నెల 16న నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డిచ్పల్లి మండలం నడిపల్లి, మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతి రైతు వేదికలోనూ నీటి వసతి, టాయిలెట్స్, సరిపడా ఫర్నీచర్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతు వేదికలు పరిశుభ్రంగా ఉండాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా వేదిక ఆవరణాలలో అందమైన పూల మొక్కలు, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నటించాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమానికి ఆదర్శ రైతులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి జరుపనున్నందున ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## భారత కమ్యూనిస్టు సిపిఐ 17వ మహాసభను విజయవంతం చేయాలి

**జమ్ముల జితేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల నాయకుల జమ్ముల జితేందర్ రెడ్డి, పావులూరి మల్లిఖర్జునరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది ... ఈ సమావేశానికి ముఖ్య అతిది రాష్ట్ర నాయకులు మండల ఇన్చార్జి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమావేశం లచ్చుగుడం గ్రామంలో 16వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని , ఈ సమావేశానికి ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు.రానున్న పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని కోరారు .సిపిఐ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గుండ్ల నాగరాజు, గ్రామ ఉపాధ్యక్షులు తుపాకుల లక్ష్మీ, నారయణ ఏనుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు ,మాజీ ఎంపీటీసీ ,రాచకొండ అంజయ్య ,సహాయక కార్యదర్శి గుండ్ల బేబీ రాణి , పట్టా సుధాకర్ , గద్దల కిషోర్ , బండి కృష్ణ, దారెల్లి మరియదాసు గంగుల యలమంద, బండి తిరుపతి, ఈర్ల కృష్ణ పాల్గొన్నారు.

## నీట్ యుజి ఫలితాలు విడుదల

**రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్‌కు ఫస్ట్‌ర్యాంక్**

**మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష అవదియకు రెండో ర్యాంకు తెలంగాణకు చెందిన జీవన్ సాయి కుమార్‌కు 18వ ర్యాంకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కార్తీక్ రామ్‌కు 19వ ర్యాంకు**

హైదరాబాద్: దేశంలో వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి 2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో రాజస్థాన్‌కు చెందిన మహేష్‌కుమార్ దేశంలోనే మొ దటి ర్యాంకు సాధించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవధియాకు రెండో ర్యాంకు, క్రిషాంగ్ జోషి మూడో ర్యాంకుకు దక్కింది. అలాగే ఢిల్లీ కి చెందిన మృణాల్ కిషోర్ ఝూకు నాలుగో ర్యాంకు, అవికా అగర్వా ల్‌కు ఐదో ర్యాంకు లభించింది. దేశవ్యాప్తంగా 22,09,318 మంది వి ద్యార్థులు పరీక్షలు రాయగా 12,36, 531 మంది అర్హత సాధించినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) తెలిపింది. ఇటీవల ఎన్‌టిఎ నీట్ యుజి పరీక్ష ప్రాథమిక కీ విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించింది. వాటిని పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టిఎ శనివారం తుది సమాధానాల కీ తో పాటు ఫలితాలను విడుదల చేసింది. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి https://neet.nta.nic.inవెబ్‌సైట్ ద్వారా స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య నీట్ యుజి పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 552 కేంద్రాలతో పాటు దేశం విదేశాలలో 14 నగరాలలో నీట్ యుజి పరీక్షను నిర్వహించారు. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎస్‌ఎంఎస్, బియుఎంఎస్, బిహెచ్‌ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇంగ్లిష్, హిందీ, తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో పరీక్షను నిర్వహించారు.

సత్తా చాటిన తెలుగు విద్యార్థులు : నీట్ - యుజి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తాచాటారు. తెలంగాణ నుంచి 41, 584 మంది విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్‌కు నుంచి 36,776 మంది విద్యార్థులు అర్హత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్‌కు 18వ ర్యాంకు సాధించారు. ఎపికి చెందిన దర్బా కార్తీక్‌రామ్ కిరీటికి 19వ ర్యాంకు దక్కింది. తెలంగాణకు చెందిన షణ్ముఖ్ నిషాంత్‌కు 37, మంగారి వరుణ్‌కు 46, యంద్రపాటి షణ్ముక్‌కు 48వ ర్యాంకు వచ్చింది. అలాగే ఎపికి చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్‌కు 56వ ర్యాంకు, దేసిన సూర్యచరణ్‌కు 59, పొదిలపు అవినాశ్‌కు 64వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్‌కు 70వ ర్యాంకు సాధించారు. తుమ్మూరి శివ మణిదీప్‌కు 92వ ర్యాంకు దక్కింది. తెలంగాణకు చెందిన బిదీష మాఝీ 95వ ర్యాంక్ సాధించారు.

# ఉచితంగా 10 వేల పండ్ల మొక్కల పంపిణి

**ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం విజయానికి గుర్తుగా**

**ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం విజయానికి సూచికగా ఉచితంగా 10 వేల పండ్ల మొక్కల కార్యక్రమానికి హాజరై పంపిణీ చేసిన ప్రేమ్ కుమార్, కెపిహెచ్ బి కాలనీ 3వ ఫేస్ రమ్య గ్రౌండ్స్ లో వాసుదేవుడు ఆహ్వానం మేరకు మన కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్,జస్టిస్ భవానీ ప్రసాద్, మిరియాల రాఘవ రావు, వాకాడ తిరుమలరావు, బసవాల శ్రీనివాస్, అంధే శ్రీరామ్ మూర్తి, యర్రా ఆనందరావు,దాసరి రంగారావు, మోటెపల్లి భరత్, హెచ్చ్ మూర్తి, వుచా రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఉచితముగా 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినీ ఇచ్చే కార్యక్రమాలు అని, ఇంకా మరేన్నో సేవా కార్యక్రమాలు చెయ్యాలి అని వాసుదేవుడు (జి హెచ్ ఎల్) మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్" వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీరమహిళలు, మెగా అభిమానులు తధితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ అబ్దుల్ ఖలేక్ కుమార్తె వివాహానికి హాజరై నూతనవధూవరులనుఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . ఈ వివాహ వేడుకలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## స్టేట్ బ్యాంక్ వద్ద కల్వర్టు మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్వాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిపై వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ వద్ద మరమ్మత్తు పనులను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగంగాధర్తోకలిసిపర్యవేక్షించారు...స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న పెద్ద డ్రైనేజీ కల్వర్టు లోపల పూడిక పెరుక పోవడం తో చిన్న వర్షానికి మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండేది.స్థానిక శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు శుక్రవారం నుండి స్టేట్ బ్యాంక్ వద్ద కల్వర్టు పూడిక తీసే పనులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ దగ్గరఉండిపనులుచేపట్టారు.సుమారు 6 గంట ల పాటు ట్రాక్టర్ తో స్లాబ్ కొంత తొలగించారు.కలవరు లోపల 5అడుగుల మేర పూడిక ఉండటం తో కల్వర్టు కు మధ్యలో, రెండు చివరల , డ్రిల్ చేసి పూడిక తీయడంప్రారంభించారు.పట్టలోనే ఈ ఎస్బిఐ బ్యాంకు వద్ద వర్షం వస్తె చెరువును తలపించింది...దీనికి శాశ్వత పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేస్తున్నామని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు.ఆయన తో పాటు స్థానిక నాయకులు మహమ్మద్ ఎజాజ్,బాబా , రఫీక్, తదితరులు, పాల్గొన్నారు.

## దండోరా ఆవిర్భావ దినోత్సవం నాడు గ్రామాలు డప్పులతో దద్దరిల్లాలి..

**జూలై 7న ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుదాం.**

**కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మాదిగ ల ఉద్యమం మానవతా ఉద్యమం" గా మారిందని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ముప్పై ఏళ్ల క్రితం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక త్యాగాలతో,వరుస విజయాలతో , అంతిమంగా వర్గీకరణ విజయం తో అన్ని వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమంగా మారిందని ముప్పై సంవత్సరాల అనంతరం ఈ జూలై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల సమక్షంలో జరిపే విధంగా, గ్రామాలు డప్పులతోదద్దరిల్లేవిధంగాఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాలు ఇప్పటి నుండే కృషి చేయాలని పిలుపునిస్తున్నాం.అలాగే నూతన కమిటీలనుపునఃనిర్మించుకోవాలని గుర్తు చేస్తున్నాం. శనివారం బాన్సువాడ గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.మండల కన్వీనర్ దొబ్బల గంగాధర్ ఆద్వర్యంలోజరిగినఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు, కొత్తోల్ల యాదగిరి, కొక్కొండ డాకయ్య , శైలేష్ మాదిగ నాయకులు కేకుర్ల విజయ్, మహిళా నాయకులు బానాపురం లావణ్య పద్మ , స్థానిక నాయకులు శివ కుమార్, వినోద్ కుమార్,రాజ్ కుమార్, విక్రమ్, విజయ్ సాయి,తదితరులు, పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
15-06-2025
5

# పార్టీలు మారారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యం..

**బిహెచ్ఎల్ చౌరస్తా నుండి అమీన్ పూర్ బంధం కొమ్ము కనెక్టివిటీ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నిరసన కార్యక్రమం..**

**స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి కోసం అన్ని శంకుస్థాపన ఐతే చేశారు పనులు ఎక్కడ సారూ...**

**పనులు ప్రారభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదు..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



చందానగర్ డివిజన్, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల రోజు ప్రజలు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్, 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యాయి. శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై - నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని తెలియజేశారు, అసలు బిహెచ్ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్ , అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇవికాక గత ప్రభుత్వంలో టియూఎఫ్ఐడీసీ ద్వారా 17 కోట్లు, ఎస్డిఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, ద్వారా మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారు, కానీ మన దగ్గర 2 కిలోమీటర్ ల రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదని, ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని,ఇది ప్రభుత్వాల చేతకాని తనమా , ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు,ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని , అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అన్నారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి పూర్తి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు , ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు తో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, దీనిపై చుట్టుప్రక్కల కాలనీ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రవీందర్రావు, రాఘవేంద్రరావు, నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, డాక్టర్ వంశీ, సింధూ రెడ్డి, చారి ,జితేందర్, రాజు శెట్టి, పద్మ, వినయ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బిజెపి కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బిజెపి కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు పుట్టినరోజు సందర్భంగా లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి లోని బిజెపి కార్యాలయం లో హర్షణపల్లి సూర్యారావు నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, వారితోపాటు ఆకుల వెంకటస్వామి, యంజాల పద్మయ్య, నాగరాజు, కృష్ణప్రియ, శంకర్ రెడ్డి, సంతోష్, రమణా రెడ్డి, మంజు, ఇమ్రాన్, మంజునాథ, సాయన్న తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు, అభిమానులకు మామిడి పండ్లను పంపిణీ చేయడం జరిగింది.

**బాన్సువాడ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో**

## ఘనంగా ప్రపంచ రక్త దాన దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలను ప్రభుత్వ ఏరియా దావకాన ఆర్ఎంవో సుజాత శాలువా కప్పి సన్మానం చేశారు. రక్తదానం చేయడం వల్ల మరోకరి ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన యువకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ పిఆర్ఓ ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాస్, రాఘవేందర్, సూర్యకాంత్, శ్రీనివాస్, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్ప సభ కార్యక్రమంలో భాగంగా శనివారం బాన్సువాడ రూరల్ మండలంలోని పులి గుండు తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బాన్సువాడ రూరల్ మండల అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్ , మాజీ అధ్యక్షులు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, బూత్ అధ్యక్షులు మోహన్, పులి గుండు తండా మాజీ సర్పంచ్ ఉషా నాయక్, సురేష్, దత్తు, రాజు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాన్సువాడలో జాతీయ లోక్ అదాలత్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో శనివారం జాతీయ లోక్ పదాల సందర్భంగా బాన్సువాడ కోర్టు ప్రాంగణంలో బాన్సువాడ కోర్ట్ జడ్జి కుమారి టిఎస్పి భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాన్సువాడ కోర్ట్ జడ్జ్ కుమారి టిఎస్పి భార్గవి మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు అందరూ ఉపయోగించుకొని తమ తమ కేసులనుపరిష్కరించుకోవాల్సిందిగాతెలపడంజరిగింది.రాజీమార్గమే రాజ మార్గం అని, కక్షిదారులు తమ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులు ఇద్దరు గెలవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలోఏజిపిలక్ష్మీనారాయణమూర్తి, సీనియర్ అడ్వకేట్ రమాకాంత్ కులకర్ణి, రూరల్ సీఐ రాజేష్ ,కోర్టు, బ్యాంకు, పోలీస్, సిబ్బంది తోపాటు కక్షిదారులు, తదితరులు, పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు..

**కేసునమోదు చేసిన ఎస్. ఐ ఆంజనేయులు**



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలం లోని గుడిమెట్ గ్రామ శివారులో గల రైస్ మిల్ వద్ద శనివారం రోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో లింగంపల్లి గ్రామానికి చెందిన కమిల్ల చిన్న సాయిలు అనే వ్యక్తి బైక్ పైన లింగంపల్లి నుండి గాంధారికి వస్తుండగా వెనకాల నుంచి వస్తున్న పద్మాజివాడి గ్రామానికి చెందిన దత్తారెడ్డి అనే వ్యక్తి షిఫ్ట్ డిజైర్ కారు నడుపుతూ వెనకనుంచి ఢీకొట్టడం వల్ల బైకు నడుపుతున్న కామిల చిన్న సాయిలు కు తలకు చేతులకు తీవ్ర రక్త గాయాలైనాయి అయిందని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.వెంటనే 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగింది అని తెలిపారు. గాయాలు పాలైన అన్న కమిల్ల పెద్ద సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.

**శ్రీ హరిహర క్షేత్ర దేవస్థానం**

## శ్రీ రామ పట్టాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శ్రీ హరిహర క్షేత్ర దేవస్థానం శ్రీ రామ పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం..

**మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్**

వర్ధన్నపేట,జూన్14,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరం గాను నాలుగవ తరగతిలో ప్రవేశాలు పొందుట కు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను 4 వ తరగతి ప్రైవేశానికి విదార్థినీ, విదార్థుల ఎంపికకు 15.06.2025 సాయంత్రం 5.00 గం. లోపు http://tgss telangana. gov.in/ web-site లో నమోదు చేయవలెను. వర్ధన్నపేట మండలంలోని అన్ని పాఠశాలలో 3వ తరగతి ఉత్తీర్ణులైన విదార్థులు 01.09.2016 - 31.08.2017 మధ్య జన్మించిన, విద్యార్థిని విదార్హులు అర్హులు. రిజిస్ట్రేషను చేసుకున్న విద్దార్థినీ, విదార్థులు 18.06.2025 రోజున మండలస్థాయిలో ఎంపికకు జడ్పీహెచ్ఎస్ కట్ర్యాల, మండలం వర్ధన్నపేట యందు గైడ్ టీచర్ తో ఉదయం 9:30లకు హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ సోమన్న సెల్ నంబర్. 9441454178 ను సంపాదించాలని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఈనెల 16న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

హైదరాబాద్: జూన్ 16వ తేదీన తెలంగాణ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఎల్లుండి(సోమవారం) మధ్యాహ్నం 12 గంటలకు సప్లిమెంరటీ ఫలితాలను వెల్లడించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. గత నెల 22వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 4.2 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫెయిల్ అయిన వారితోపాటు మార్కులు మరిన్ని పెంచుకోవాలనుకునే విద్యార్థులు కూడా పరీక్షలు రాశారు.

## నటీ కల్పికపై మరో కేసు నమోదు



సోషల్ మీడియాలో అసభ్యకరమైన పదజాలంతో కూడిన వీడియో పోస్టింగ్ చేసిన సినీనటి కల్పికపై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల గచ్చిబౌలిలో ప్రీజం పబ్బులో కేక్ ఇవ్వలేదని సినీనటి కల్పిక గొడవ చేసిన విషయం తెలిసిందే. సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పబ్బు యాజమాన్యం గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే తనపై కల్పిక ఇన్‌స్టాగ్రాంలో అసభ్యంగా తిడుతూ పోస్టింగ్ పెడుతోందని, తనకు మెసేజ్‌లు పెట్టి దారుణంగా మాట్లాడుతోందని కీర్తన అనే యువతి హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆన్‌లైన్‌లో అభ్యంతరకరమైన రీతిలో కల్పిక వేధింపులకు పాల్పడుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై వాట్సాప్ స్టేటస్ పెడుతోందని, వాటికి సంబంధించిన స్క్రీన్ షాట్స్‌ను బాధితురాలు పోలీసులకు సమర్పించారు. వాటిని పరిశీలించిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కల్పిక గణేష్‌పై 67ఐటిఏ 2000,2008,79,356 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు.

# ప్రతిఘటిస్తున్నది మేము.. సాగిలపడింది మీరు

**నాడు జగన్ సర్కార్‌తో బిఆర్ఎస్ కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందాలే తెలంగాణకు శాపంగా మారాయి**

**బనకచర్లను తిరస్కరించాలని జనవరిలోనే కేంద్రానికి లేఖ రాశాం**

**జూన్ 13న మరోసారి లేఖ రాశాం డిపిఆర్ ప్రతిపాదనలను అడ్డుకోవాలని, టెండర్లను రద్దు చేయాలని కోరాం**

**కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కుదించింది మీరు కాదా?**

**హరీశ్‌రావుకు నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ కౌంటర్**

హైదరాబాద్: బనకచర్ల-గోదావరి లింక్ ప్రాజెక్టును గట్టిగా ప్రతిఘటించిందే తమ ప్రభుత్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ప్రకటనపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పం దించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె సిఆర్, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహ న్ రెడ్డి లోపాయికారిగా కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణకు శాపంగా మారాయని విమర్శించారు. ఏపి సిఎం నిధుల కోసం రాసిన లేఖపై తాను జనవరి 22 నే కేంద్రానికి రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉదహరించారు. అధికారికంగా ఉన్న అభ్యంతరాలను లేవనెత్తుతూనే జూన్ 13 నాటి ప్రతిపాదనలను తిరస్కరించడంతో పాటు డిపిఆర్ ప్రతిపాదనలను నిలువరించి టెండర్లను రద్దు చేయాలని తాను డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. ఏపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం దీనికి సంబంధించిన లేఖలను మీడియాకు విడుదల చేశారు. శుక్రవారం ఆయన రాసిన లేఖలో ఏపి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ను అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టు టెండర్లను కూడా నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏపి ప్రభుత్వం దూకుడుచర్యలు తెలంగాణకు శరఘాతంగా మారుతున్నాయని, గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఏపి పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు దక్కాల్సిన గోదావరి నదిజలాల వాటా హక్కును ప్రత్యక్షంగా దిక్కరించడమే అవుతుందని మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ఏపి ప్రభుత్వం డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) సమర్పించడం అంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించి నట్లు అవుతుందా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఏపి వెనుకబాటు తనాన్ని అడ్డు పెట్టుకుని బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రంపై నిధుల కోసం వత్తిడి చేస్తూ కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపి ముఖ్యమంత్రి లేఖ రాసిన ఉదంతాన్ని మంత్రి ఉత్తమ్ ప్రస్తావించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఆలేరు ఎమ్మెల్యే పెంట్ హౌస్‌లో

# ఇంటి పనిమనిషి భర్త అనుమానాస్పద మృతి

**ఉరి వేసుకుని మృతి చెందినట్లు భార్య గుట్ట పోలీసులకు ఫిర్యాదు..**

**భువనగిరి ఏరియా ఆసుపత్రిలో శవం పోస్టుమార్టం**


**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న యాదగిరిగుట్ట పోలీసు..**



భువనగిరి ఏరియా ఆసుపత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న బీర్ల ఐలయ్య



అనుమానాస్పద పరిస్థితుల్లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భవనం పెంట్ హౌస్‌లో ఉరివేసుకొని మృతి చెందిన గంధమల్ల రవి



విలపిస్తున్న మృతుడు గంధ మల్ల రవి భార్య

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భవనం మూడవ అంతస్తులోని పెంట్ హౌస్ లో ఇంటి పనిమనిషి భర్త అనుమానాస్పదంగా ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి భార్య యాదగిరిగుట్ట పట్టణ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. హుటాహుటిన ఆత్మహత్యకు పాల్పడిన గంధ మల్ల రవి శవాన్ని జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమితం తరలించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కాలంలో సరే ఎమ్మెల్యే మందలించడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజులుగా తన సొంత గ్రామంలో ఉన్న మృతుడు యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే భవనంలో కలిగిఉన్న పెంట్ హౌస్ లో ఉరి వేసుకొని మృతి చెందడం పట్ల పలు అనుమానాలను బంధువులు గ్రామస్తులు వ్యక్తపరుస్తున్నారు. గంధమల్ల రవి మృతదేహాన్ని బంధువులు రాకామునుపే శుక్రవారం రాత్రికి రాత్రే భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించడంపట్లా పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. భువనగిరి ఏరియా ఆసుపత్రి అధికారులు రవి శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం, ఐలయ్య ఆసుపత్రికి సందర్శించి మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. యాదగిరిగుట్ట టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

**గంధమల్ల రవి మృతి పట్ల నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి**

**బిఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య**

ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య సొంత బంగ్లాలో కలిగి ఉన్న పెంట్ హౌస్‌లో ఆ ఇంట్లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పనిమనిషి భర్త ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటనపై పలు అనుమానాలు వ్యక్త మౌతున్నాయని బిఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య వ్యక్తపరిచారు. గంధమల్ల రవి ఆయన పెంట్ హౌస్ లో ఎందుకు ఉరి వేసుకోవడం జరిగిందో, శుక్రవారం రాత్రి కి రాత్రే ఉరి వేసుకున్న అతని శవాన్ని కిందికి దింపిన వారెవరు? పోస్టుమార్టం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయని తెలిపారు. రవి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ దక్షిణాఫ్రికా

మొదటి పేజీ తరువాయి




కంగారూలు.. బంతితో ఆకట్టుకున్నారు. కమిన్స్, స్టార్క్, హాజిల్‌వుడ్‌లు కట్టుదిట్టంగా బంతులేశారు. మార్‌క్రామ్ అప్పుడప్పుడు బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును ముందుకు కదిలించాడు. ట్రిస్టన్ స్టబ్స్ (8)ను స్టార్క్ బౌల్డ్ చేయటంతో ఆసీస్ శిబిరంలో ఆశలు చిగురించాయి. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 241. మరో 41 పరుగులే చేయాల్సిన దశలో మార్‌క్రామ్, డెవిడ్ (21 నాటౌట్) జోడీ మరో భాగస్వామ్యం నిర్మించారు. ఆసీస్ కొత్త బంతి అందుకునే సమయానికి సఫారీలకు మరో 14 పరుగులే అవసరం. కొత్త బంతితో హాజిల్‌వుడ్‌పై 4, 3 పరుగులు చేసిన మార్‌క్రామ్.. అదే ఓవర్లో హెడ్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. మార్‌క్రామ్ అవుటయ్యే సమయానికి సఫారీలకు మరో ఆరు పరుగులు అవసరం. టెయిలెండర్ కైల్ వెరెనె (4 నాటౌట్) తోడుగా డెవిడ్ లాంఛనం ముగించాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ (3/66), జోశ్ హాజిల్‌వుడ్ (1/58), పాట్ కమిన్స్ (1/59) వికెట్లు పడగొట్టారు.

అతడే ఒక సైన్యమై! : లార్డ్స్ పిచ్ పేసర్లకు చక్కగా సహకరిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 212 పరుగులకు కుప్పకూలినా.. పాట్ కమిన్స్ ఆరు వికెట్లతో విజృంభించి దక్షిణాఫ్రికాను 138 పరుగులకే ఆలౌట్ చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల విలువైన ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా.. తొలి రెండు రోజుల్లో ఆధిపత్యం చెలాయించింది. రెండో ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్ (58 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో దక్షిణాఫ్రికాకు 282 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆసీస్ భీకర పేస్ త్రయం, ఎటువంటి పరిస్థితుల్లోనైనా మాయ చేయగల నాథన్ లయాన్ ఆసీస్ అమ్ములపొదిలో ఉండగా.. సఫారీలకు మరోసారి భంగపాటు తప్పదేమో అనిపించింది. చేతిలో 8 వికెట్లు ఉండగా, మరో 69 పరుగులే చేయాల్సిన దశలో సహజంగా బ్యాటింగ్ జట్టు గెలుపు నల్లేరు మీద నడకే అనుకుంటాం. కానీ లార్డ్స్‌లో దక్షిణాఫ్రికా ఒత్తిడిలో పడింది. ప్రతి పరుగు కోసం చెమటోడ్చేలా ఆసీస్ పేసర్లు బంతులేశారు. 69 పరుగుల కోసం దక్షిణాఫ్రికా 27.4 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిందంటే కంగారూ బౌలర్లు ఏ స్థాయిలో రాణించారో తెలుస్తోంది. కానీ లార్డ్స్‌లో సఫారీ ఓపెనర్ ఎడెన్ మార్‌క్రామ్ (136) దక్షిణాఫ్రికా రాత తిరగరాశాడు. రియాన్ రికెల్టన్ (6), వియాన్ ముల్డర్ (27) ఆరంభంలోనే నిష్క్రమించినా.. ఓ ఎండ్‌లో నిలదొక్కుకున్నాడు. కెప్టెన్ తెంబ బవుమాతో కలిసి 147 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు. కమిన్స్, స్టార్క్, హాజిల్‌వుడ్ సహా లయాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న మార్‌క్రామ్ 156 బంతుల్లో సెంచరీ సాధించాడు. డ్రైవ్, పుల్ షాట్లతో పరుగులు రాబడుతూ దక్షిణాఫ్రికాను ప్రపంచ చాంపియన్‌గా నిలిపాడు.

## బనకచర్లపై ఎందుకింత మౌనం..?

మొదటి పేజీ తరువాయి



నోరు మెదపడం లేదని నిలదీశారు. తాత్కాలిక ఒప్పందానికి మించి ఏపీ ప్రభుత్వం కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే మౌనంగా చూస్తూ ఎందుకుంటున్నారని ప్రశ్నించారు.

ఇదే విషయమై రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సైతం ఒక్క మాటా మాట్లాడటం లేదని విమర్శించా రు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా మీకు పట్టదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్లీ ప్రాజెక్టు విషయంలో గతంలో చంద్రబాబు మహారాష్ట్రపై పెద్ద ఎత్తున పోరాటం చేశారని హరీశ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే తరహాలో బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబుతో దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడతారా? అని సీఎంను అడిగారు. తెలంగాణ కంటే పదిశాతం నిధులను అదనంగా ఆంధ్రాకు ఇచ్చామంటూ కేంద్ర మంత్రి బండి సంజరు ప్రకటించారని గుర్తు చేశారు. మరోవైపు నదుల అనుసంధానం పేరిట ఏపీ సర్కారు తన పరపరితో కేంద్రం నుండి నిధులను తెచ్చుకుంటోందని పేర్కొన్నారు. అయినా సీఎం రేవంత్‌లో కదలికలేదని వాపోయారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి, తెలంగాణకు నష్టం జరక్కముందే బనకచర్లను అడ్డుకోండని సీఎంకు, మంత్రులకు హితవు పలికారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పోరాటం నిర్వహించతలపెట్టినా.. బీఆర్ఎస్ తరపున పూర్తి మద్దతునిస్తామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానించినా సహకరిస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకవేళ కాంగ్రెస్ సర్కారు ముందుకు రాకపోతే.. తమ పార్టీయే న్యాయ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## వచ్చే ఎన్నికల్లో బిసి సిఎం ఖాయం

మొదటి పేజీ తరువాయి

మేరకు కుల సర్వేను శాస్త్రీయ బద్దంగా నిర్వహించారని తెలిపారు.




పోరాడితే వచ్చేవి హక్కులు : ఈటల

అడుక్కుంటే వచ్చేది కాయో, పండు కానీ పోరాడితే మాత్రం వచ్చేది మాత్రం హక్కులు, అధికారం అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. అణిచివేతకు గురైన వారు మాత్రమే సంఘాలు ఏర్పాటు చేసుకుని తమ హక్కులు కోరుతారు, అలాంటి వారే పుస్తకాలు రాస్తారు, ఉద్యమాలు చేస్తారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యం, రాజ్యాంగం ఎవరి చేతిలో ఉందనే దానిమీద ఆధారపడే రేపటి ఫలితాలు ఉంటాయని చెప్పిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్, ఐఏఎస్, డాక్టర్ ఏది కావాలన్నా మెరిట్ ఉండాలి కానీ, రాజకీయ నాయకులకు కూడా మెరిట్ ఉండాలనేది తన అభిప్రాయమన్నారు. అదికూడారాజ్యాంగ స్ఫూర్తిని సమగ్రంగా అర్థం చేసుకునే మెరిట్ కావాలి. ఒకప్పుడు విద్యార్థి సంఘాలు ఉండేవి కానీ, ఈ రోజుల్లో విద్యార్థులు కంప్యూటర్ మైకంలో పడుతున్నారన్నారు. వారిలో సామాజిక స్పృహ తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బిసిలు హక్కుల కోసం ఉద్యమించాలి: నరహరి

బిసిల్లో ఆత్మ న్యూనత భావం పెరిగిపోతోందని, ఓబిసి సమాజానికి సరైన దిశ నిర్దేశం చేయాల్సిన అవసరం ఎతైన ఉందని ఓబిసిల పోరుబాట పుస్తక రచయిత, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.నరహరి పిలుపు ఇచ్చారు. బిసిలందరూ తమ కులాలను పక్కనపెట్టి సంఘటితంగా బిసి హక్కుల కోసం ఉద్యమించాలని, సంఘటిత శక్తిగా ద్యమిస్తే దానంతట అదే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం చేసే కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో యాభై శాతానికి పైగా ఉన్న ఓబిసిలు రాష్ట్ర చట్టసభల్లో ఆమేరకు ప్రాతినిధ్యం లేదన్నారు. వెనుకబడినతరగతుల్లో చైతన్యం నిండుగా ఉందని, అయితే కలిసి పనిచేయడంలోనే వెనుకంజవేస్తున్నారని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి పూర్ణచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటీ బిసిలు పాలకులుగా ఉంటే తప్ప పూర్తిస్థాయిలో న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. ఇందుకు ఇటీవల రాష్ట్రంలో జరిగిన సమాచార హక్కు కమిషనర్ల నియామకాలు నిదర్శనమన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఓబిసిల పోరుబాట పుస్తకంలోని తొమ్మిది అధ్యయనాలను సభకు పరిచయం చేస్తూ అందులోని ముఖ్యాంశాలను సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కుమార్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అధ్యయన వేదిక అధ్యక్షుడు వి.ప్రకాష్ తదితరులు పాల్గొనగా, సహ పుస్తక రచయిత అడ్వకేట్ పృధ్వీరాజ్‌సింగ్ పరమాల్ వందన సమర్పణ చేశారు.

## హాలీవుడ్‌ను తీసుకురండి

మొదటి పేజీ తరువాయి





తరువాత గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది సినీ పరిశ్రమ అభివృద్ధి కోసమే అని చెప్పారు. ఎక్కువ తక్కువ అనే తేడాలు లేకుండా అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. తాను మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో ఉంటానని, సినీ పరిశ్రమకు ఏం కావాలో తనకు చెబితే ఇస్తానని అన్నారు. తాను ఏ హొదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమకు అండగా ఉంటుందని, ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 మిలియన్ డాలర్లకు చేరుస్తామని తెలిపారు.

### గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క

గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గద్దరన్న తమకు ఒక స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. తెలిపారు. గద్దర్ అంటే చైతన్యం, గద్దర్ అంటే విప్లవం, గద్దర్ అంటే మార్పు అని, ఆయన స్ఫూర్తితోనే తాము పోరాటాలు చేశామని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అవార్డులు ఇవ్వడానికి తాము గర్వంగా ఫీలవుతున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సినీ పెద్దల అందరి సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని చెప్పారు. సినీ అవార్డులు ఇస్తే బాగుందని నిర్మాత దిల్ రాజు ముందుగా ప్రతిపాదించారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి విడుదలైన అన్ని సినిమాలకు అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన అందరికీ సిఎం ధన్యవాదాలు తెలిపారు.





